క్లుప్తంగా

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాయకులు

మిర్యాలగూడ : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఆ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకంలో భాగంగా మంగళవారం రూ.1.5లక్షల రుణమాఫీ చేయగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన రైతువేదికలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర నాగు నాయక్, నందినిరవితేజ, బంటు కిరణ్, కందుల నరసింహారెడ్డి, సిద్దునాయక్, కిషన్ నాయక్, మోహన్‌రెడ్డి, శివచరణ్, ఓర్సు వెంకటేశ్వర్లు, బాలునాయక్ పాల్గొన్నారు.

పదకొండు మంది కార్యదర్శులు బదిలీ

నిడమనూరు: మండలంలో పదకొండు మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేశారు. కార్యదర్శుల నియామకాలు అయిన తర్వాత మొదటి సారిగా మండలంలో భారీగా బదిలీలు జరిగాయి. మండలంలో 29 గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు ఉన్నారు. అందులో ముగ్గురు వివిధ కారణాల రీత్యా సెలవులో ఉన్నారు. మిగిలిన 26 మందిలో 11మందిని బదిలీ చేయగా వీరిలో ఐదుగురిని ఇదే మండలంలో సర్దుబాటు చేయగా ఆరుగురిని ఇతర మండలాలకు బదిలీ చేశారు. వీరంతా బుధవారం పాత స్థానాల్లో రిలీవ్ అయి కొత్త జీపీల్లో బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది. బదిలీ అయిన వారిలో కొంత మంది సక్రమంగా పనులు చేయడం లేదనే ఫిర్యాదులు ఉన్నట్లు తెలిసింది. మండలంలోని శాఖాపురం జీపీ నుంచి కార్యదర్శి కిషన్‌ను మిర్యాలగూడ మండలానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఇంకా ఎవరికీ పోస్టింగ్ ఇవ్వలేదు.

తెరుచుకోని విద్యాధికారి కార్యాలయం



తాళం వేసి ఉన్న ఎంఈఓ కార్యాలయం

చింతపల్లి: మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయం తాళం మంగళవారం తెరుచుకోలేదు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ఉపాధ్యాయులు కార్యాలయం తాళాలు తెరుచుకోకపోవడంతో వెనుదిరుగాల్సి వచ్చింది. మండల విద్యాధికారి ఇంచార్జి ఎంఈఓగా విధులు నిర్వహిస్తుండటంతో విద్యాశాఖపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. దీంతో కిందిస్థాయి సిబ్బంది కనీసం కార్యాలయం తెరిచే పరిస్థితి లేదని పలువురు ఉపధ్యాయులు వాపోయారు.

'చలో ఢిల్లీ' కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

త్రిపురారం : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ ఆగస్టు 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష నిర్వహిస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం సభ్యులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీకి మాదిగ ఉప కులాల మీద ఏలాంటి చిత్తశుద్ధి ఉన్నా పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొజ్జ సోమయ్య, మెండికత్తి అశోక్, సైదులు, జెర్రిపోతుల నాగయ్య, కందికట్టి యాదగిరి, కుమ్మరి విజయ్, కొండేటి సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

అడవిదేవులపల్లి : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ కరుణాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, కూరల నాణ్యత, బియ్యం, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు డిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్‌టో నాగలక్ష్మి ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

అడవిదేవులపల్లి మండలం చాంప్లతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గోన్యాతండా అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ కరుణాకర్ సందర్శించి చిన్నారులకు అందిస్తున్న భోజనం వస్తు సామగ్రిని పరిశీలించారు. మండలంలోని ఉల్సాయిపాలెంలో సైగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలనుడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీఓ మోసిన్‌బిన్‌అహ్మద్ తదితరులు ఉన్నారు.

చి'వరి' దశ వరకు నిరందేనా !

- 20అడుగులకు పడిపోయిన డిండి ప్రాజెక్టు నీటిమట్టం
- నెల రోజులకు సరిపడా మాత్రమే నిల్వ ఉన్న నీరు
- ఇప్పటి వరకు 40శాతం కూడా పూర్తి కాని వరినాట్లు



డిండి ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీరు

డిండి: వానాకాలం వరిసాగుకు పంట చివరి దశ వరకు సాగు నీరు అందుందో లేదో అని డిండి ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టు నీటి మట్టం పడిపోతుండడం, ఎగువ నుంచి నీరు రాకపోవడంతో వానాకాలం సాగు ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నిండడంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందిస్తారని రైతులు ఆశిస్తున్నారు.

జూన్ 28న నీటి విడుదల

ఇరిగేషన్ అధికారులు జూన్ 28న డిండి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 36 అడుగులు(2.5 టీఎంసీలు) ఉంటేనే ఎడమ కాలువ ద్వారా 12,500 ఎకరాలు, కుడి కాలువ ద్వారా 250 ఎకరాల సాగుకు పంట చివరి దశ వరకు నీరు సరిపోతుంది. కానీ, ప్రాజెక్టు నుంచి సాగుకు నీటిని విడుదల చేసిన సమయంలో 26 అడుగులు(1.5 టీఎంసీలు) మాత్రమే నిల్వ ఉంది. వరి పంట చేతికి రావడానికి దాదాపు మూడు నెలల నుంచి నాలుగు నెలల సమయం పడుతుంది. గత నెల రోజుల నుంచి కాలువ ద్వారా నీటిని వదులుతుండటంతో ప్రస్తుతం ప్రాజెక్టులో 20అడుగుల(0.9టీఎంసీలు) నీరు మాత్రమే నిల్వ ఉంది. దీంతో నిల్వ ఉన్న నీరు కేవలం నెల రోజుల వరకే వస్తుందని, ఇప్పటి వరకు ఆయకట్టులో కేవలం 40శాతం మాత్రం కూడా వరినాట్లు పూర్తి కాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రాజెక్టులోకి నీరు వస్తేనే..

ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి ప్రస్తుతం చుక్క నీరు రావడం లేదు. డిండి ప్రాజెక్టులో ఉన్న నీటికి తోడు ఎగువ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురిసి వరద నీరు చేరడం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం(కేఎల్‌కేవై) ద్వారా ప్రాజెక్టును నింపితేనే పంట చివరి దశ వరకు సాగు నీరు అందుతుంది. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

కేఎల్‌కేవై ద్వారా నీటిని అందించాలి



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రాజెక్టులోకి నీరు వస్తేనే పంట చివరి దశ వరకు నీరు అందుతుంది. లేకుంటే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం(కేఎల్‌కేవై) ద్వారా సాగునీటిని అందించాలి

– జంగయ్య రైతు ఎర్రారం

నీటి వృథాను అరికట్టాలి



ప్రాజెక్టు నుంచి సాగుకు విడుదల చేసిన నీటిని వృథా కాకుండా పొదుపుగా వాడాలి. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు 30రోజుల నుంచి 45 రోజుల వరకు సరిపోతుంది.

– శ్రీధర్‌రావు, ఇరిగేషన్ ఈఈ

నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ముస్లిం మత పెద్దలతో మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లింలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని మస్జీద్ అర్బాత్‌లో ముస్లిం మైనార్టీ మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణతోపాటు వన మహోత్సవం పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఆగస్టు 11న మండలంలోని అవంతీపురం ఈద్గా వద్ద 2వేల మొక్కలు నాటుతామని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకూడదు

అవంతీపురం మార్కెట్‌యార్డులో ప్రతి మంగళవారం, శనివారం నిర్వహించే సంతకు వచ్చే రైతులకు, వ్యాపారులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. మంగళవారం మార్కెట్ యార్డు వద్ద సంత సందర్భంగా ఆయన పరిశీలించి మాట్లాడారు. దూర ప్రాంతాల నుంచి రైతులు, వ్యాపారులు సంతకు వస్తుంటారని వారికి ఇబ్బందులు లేకుండా తాగునీటితోపాటు ఇతర వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్‌లను రెగ్యులరైజ్ చేయాలని వినతి

ఎన్ఎస్పీ ఇరిగేషన్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎడమకాల్వ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్‌లు మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిలుకూరి బాలు, ఎన్ఎంఆర్‌లు నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, ముర్తుజా, మహెబాలి, నాగేశ్వర్‌రావు, గోవింద్, నర్సయ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టులకు ఎదురుదెబ్బలు కొత్త కాదు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ : కమ్యూనిస్టు పార్టీలకు ఎదురుదెబ్బలు కొత్తకావని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వాటన్నింటిని అధిగమించి మళ్లీ విజయం సాధించి ప్రజల కోసం నిలబడ్డ చరిత్ర ఎర్రజెండాకు ఉందని పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు గట్టికొప్పుల రాంరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, రెమడాల పరుశురాములు, సైదమ్మ, జిల్లా నగేష్, కుమ్మరి సైదులు, గుంటి శ్రీను, పుల్లయ్య, శ్రీను, ఉన్నం వెంకటేశ్వర్లు, చౌగాని వెంకన్న, ఆశీర్వాదం పాల్గొన్నారు.

సంపాదనలో కొంత సేవకు వినియోగించాలి

ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత సేవకు వినియోగించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా పట్టణంలోని పేదలు, పెయింటర్స్‌కు అందించిన అల్పాహార వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, లింగయ్య, మల్లారెడ్డి, గముక్కపాటి వెంకటేశ్వర్లు, రాంబాబు, గుండా రామారావు, డబ్బికార్ మల్లేష్, పాండు, మంద రాజు, పాశం గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- కొండమల్లేపల్లి సీఐ ధనుంజయగౌడ్



సదస్సులో మాట్లాడుతున్న సీఐ ధనుంజయగౌడ్

పెద్దఅడిశర్లపల్లి : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని దుగ్యాల మోడల్ స్కూల్‌లో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహులు, మండల విద్యాధికారి తరి రాము, ప్రిన్సిపాల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్యగౌడ్, ఎస్ఐ రాంమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు తెలియజేసారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాయే పోలీస్ శాఖ లక్ష్యం

దేవరకొండ: మాదక ద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా పోలీస్‌శాఖ మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దేవరకొండ ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు మకట్‌లాల్, ఆరీఫ్, అధ్యాపకులు కోటయ్య, శ్రీను, రేణుక, వెంకటేష్ ఉన్నారు.

అర్హులకు రుణమాఫీ వర్తింపజేయాలి

డిండి: అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీతోపాటు రైతు భరోసా అందించాలని సీపీఐ మండల కార్యదర్శి కనకాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా ఏటెల్లి వెంకటయ్యను నియమించారు. సమావేశంలో ఆ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మైనోద్దీన్, మండల సహాయ కార్యదర్శి బొల్లే శైలేష్, శ్రీనివాస్‌రెడ్డి, నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కనకాచారి

నోట్ పుస్తకాల పంపిణీ అభినందనీయం

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు భారత సేవాశ్రమ సంఘం ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేయడం అభినందనీయమని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని 11వ వార్డులోని కతాల్‌గూడ ప్రాథమికోన్నత పాఠశాలలో భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ పుస్తకాల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి, భారత సేవాశ్రమ సంఘం కార్యదర్శి మునీశ్వరానందస్వామి, ఎంఈఓ కె.అరుంధతి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూతోనే సమస్యలు పరిష్కారం



హాలియాలో పీఆర్‌టీయూ సభ్యత్వాలను ప్రారంభిస్తున్న ఫణికుమార్

హాలియా : పీఆర్‌టీయూ టీఎస్‌తోనే కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని కేజీబీవీ పాఠశాల్లో నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా కాలంలో పన్నెండు నెలల వేతనాలు ఇప్పించడంలో ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ సెలవులు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అనుముల మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు చెన్ను వెంకటరెడ్డి, మంచికంటి మధు, ఆ సంఘం నాయకులు జానారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, మందా సైదులురావు గౌతమ్, సక్రునాయక్, రామచంద్రారెడ్డి, నామిరెడ్డి వెంకటరెడ్డి, పాంపాటి అరవింద్, అహ్మద్ నోవా, లోక్‌నాథ్, నలబోతు వెంకన్న ఉన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నిడమనూరు: ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్‌టీయూ టీఎస్‌తోనే అవుతాయని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్‌స్కూల్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాస్ మాజీ జిల్లా అధ్యక్షుడు జానారెడ్డి, జీహెచ్‌ఎంలు లావూరి వెంకన్న, గౌతమ్, నాగజ్యోతి, ప్రిన్సిపాల్ రంజిత, నవీన్ కుమార్, సోమయ్య, వెంకటరెడ్డి, కొల్లు శ్రీనివాస రెడ్డి, గౌతమ్, రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

త్రిపురారం : ప్రభుత్వం కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పులిపాటి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు రవి నాయక్, సర్నాల వెంకన్న యాదవ్, పులిజాల విష్ణు కుమార్, మెండె వెంకట్, కొప్పోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి

మిర్యాలగూడ: ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీనునాయక్ కోరారు. మంగళవారం ఆయన పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలను పరిష్కరించడంతోపాటు ఆగస్టు 9న గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో లావూరి హుస్సేన్‌నాయక్, ధీరావత్ రాజునాయక్, రమేష్‌నాయక్ స్టాలిన్‌నాయక్ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం

దేవరకొండ: రాష్ట్ర మాజీ విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ పట్టణంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరమన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, ఖాదర్ బాబ, సత్తార్, సత్యనారాయణ, చంద్రమౌళి, నజీర్, తదితరులున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

కొండమల్లేపల్లి: పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద దాదాపు రూ. 8వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఎమావేశంలో దినేష్,ఆంజనేయులు,రాజు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం



భోజన ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సత్యనారాయణ

దేవరకొండ: రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయనున్నట్లు లయన్స్ క్లబ్ దేవరకొండ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ అన్నారు.లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం దేవరకొండ ఏరియా ఆస్పత్రి వద్ద భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సముద్రాల ప్రభాకర్,చిలుకూరి నిరంజన్,వనం భిక్షమయ్య, చీదెళ్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ సహస్ర ఆధ్వర్యంలో..

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు శివ పార్వతి, చేరిపల్లి జయలక్ష్మీ,సముద్రాల వనజ,మణెమ్మ,పానుగంటి చంద్రకళ పాలన్నారు.

ఘనంగా సీత్లా పండుగ



వేడుకలో పాల్గొన్న అంగడిపేట తండావాసులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట తండాలో మంగళవారం సీత్లా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు, పశుపక్షాదులు ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సంమృద్ధిగా పండాలని వర్షాలు కురువాలని కోరుతూ గిరిజన మహిళలు యువతులు సీత్లాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

దేవరకొండ: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం బీసీ కుల, జనగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలను కులాల వారీగా లెక్కించి సంఖ్యను చెప్పకుండా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో ఎదగకుండా చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో ఏకుల రాజారావు, రమావత్ లాలునాయక్, నక్క వెంకటేష్ ,వస్కుల కృష్ణయ్య, జ్యోతిబసు, ఆంజనేయులు, లలిత, భాస్కరాచారి, చంద్రమౌళి, సత్యమూర్తి, మురళి, నాగయ్య, కృష్ణాచారి, జయలక్ష్మి, సత్యం, బ్రహ్మాచారి, రామకృష్ణ, తదితరులున్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



మిర్యాలగూడ : వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన నాయకులు

మిర్యాలగూడ : ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని సీఐటీయూ దామరచర్ల మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్‌కు వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులతో పాటు సీఐటీయూ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేసి వాడపల్లి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో అక్కన్నపల్లి సైదులు, ఎండి.జహీరొద్దీన్, లావూరి పాపానాయక్, డేగల మహేశ్వరి ఉన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్ట్

దేవరకొండ: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న పలువురు ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నల్ల వెంకటయ్య, లక్ష్మి,దేవమ్మ,పద్మ, కళమ్మ, అనసూయ, చంద్రమౌళి, నిరంజన్, నాగరాజు, రవి, తదితరులున్నారు.

పెద్దవూర : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాకు వెళ్లనీయకుండా మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. గఅరెస్టయిన వారిలో ఊరే ప్రభాకర్, మట్టపల్లి అంజిరెడ్డి, ఏసు తదితరులు ఉన్నారు.

వేములపల్లి (మాడ్గులపల్లి): ప్రజాస్వామ్యంలో ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని పంచాయతీ కార్మికులు అన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న తమను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని పలువురు కార్మికులు ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో దర్శనం సైదులు, లక్ష్మయ్య, పుల్లెంల వెంకన్న, దస్తగిరి, కృష్ణ తదితరులు ఉన్నారు.

MINA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Approved by AICTE New Delhi and Affiliated to JNTUH)
Near Fire Station, Ramachandragudem, Miryalaguda, Dist: Nalgonda, Telangana State
Ph: 99663 49247, 9848207323 Email-mietw2008@gmail.com website: www.minaenggcollege.ac.in

TSECET - 2024 SPOT ADMISSIONS NOTIFICATION

BRANCHES : CSE | CSE(DS) | CSE (AI&ML) | ECE | EEE

Application form and instructions to candidates can be obtained from Administrative office. Filled in application forms along with copies of relevant certificates may be submitted in the college office between 9.00AM to 5.00PM on all working days. Selection of candidates will be made as per guidelines of T.S Government.
For further details Contact: 9966349247, 9848207323. CHAIRMAN



